

బియస్సీ పరీక్షలు రాసి ఇంటికి , వచ్చింది పద్దెనిమిదేళ్ళు నిండిన కృష్ణవేణి. కృష్ణవేణి చామని ఛాయలో అయినా అందంగా హుషారుగా వుంటుంది. ఏ విషయాన్ని గురించి అయినా స్నేహితులతో చర్చించగలదు. సినీమా పాటలు పాడగలదు. స్టేజీ యెక్కి వుపన్యాసాలు దంచగలదు. అయినా ఇంట్లో తల్లిదండ్రుల మాట కాదనదు. నాయనమ్మ అంటే ప్రాణం. తమ్ముడు రవి అన్నా అన్నగారు గోపాలం అన్నా చాలా చాలా యిష్టం.

కృష్ణవేణి యేపుగా యెదగడం చూసిన నాయనమ్మ యింక ప్రారంభించింది "నాయనా రంగా కృష్ణకి పెళ్ళీడు వచ్చేసిందిరా. ఆలశ్యం చేయక పెళ్ళికొడుకులని వెదకరా నాయనా" అంటూ రోజూ యిదే సొద.

రంగారావు తల్లిమాట జవదాటని వ్యక్తి. ఆవిడ యెప్పుడు ఏది చెప్పినా తమ మంచికోసమే చెప్తుందన్న నమ్మకం ఆయనకి. అంతే! ఆయన ఇంక కూతురుకి వరుడిని వెతకటంలో మునిగిపోయాడు. యెన్నో చెప్పుల జతలు అరగ్గా అరగ్గా చివరికి ఓ వరుడు దొరికాడు. అతని పేరు కృష్ణమోహన్. గవర్నమెంట్ వుద్యోగి. వెయ్యి రూపాయలు జీతం. అందం వుంది. చదువుంది. మర్యాద వుంది. యింకేం కావాలి?!

'తన కూతురు పక్కన సరైన జోడీ' రంగారావు పెళ్ళికొడుకుని చూసి సంతృప్తిపడి తన కూతుర్ని చూసుకునేందుకు రమ్మని పిలిచి వచ్చాడు.

వరుడు తల్లితండ్రులతో సహా వచ్చి కృష్ణవేణిని చూశాడు.

'నాకు నచ్చింది' అని చెప్పి వెళ్ళిపోయాడు. ఈ మాటకి అందరూ మురిసిపోతూన్నారు. కానీ కృష్ణవేణి మనసుకి శాంతిగా లేదు.

'కట్నం ఎంత అడుగుతారో' ఏమీ లేని పెళ్ళి కొడుకులే యెగిరి పడుతున్నారు ఈ కాలంలో. మరి ఈయనగారి వ్యవహారం యెలా వుంటుందో వూహాకి అందటం లేదు. ఆ విషయాన్ని నొక్కి నొక్కి అడిగింది తండ్రిని. అప్పటికి గానీ ఆయన ఆకాశంలోంచి నేలమీదకి దిగలేదు.

'ఇంకా ఆ విషయం మాట్లాడలేదమ్మా. నేవెళ్ళి అతని తల్లితండ్రులతో మాట్లాడి వస్తాను' అని ప్రయాణమై వెళ్ళిన తండ్రి తిరిగి వచ్చాడు. కానీ ఆయన ముఖం గంభీరంగా వుండిపోయింది.

'ఏమైంది నాన్నా' అడిగింది దగ్గరగా వచ్చి కూర్చుని.

'ఆ..' అని యేదో చెప్పబోయి కూతురి మొఖంలోకి పరీక్షగా చూసి యేదో ఆలోచించి ఆఖరున అన్నాడు.

"అబ్బాయి నీకు నచ్చాడు. అతనికి నువ్వు నచ్చావు. యింక మిగతా విషయాలు మేమూ మేమూ చూసుకునేవి. నువ్వు యివి పట్టించుకోకు"

"అదేమిటి నాన్నా అలా అంటారు. మీ కష్టసుఖాల్లో భాగం నాకు లేదా!"

"వుందమ్మా కానీ..." ఆయన మాట మింగేశాడు.

**ఈ మాట నచ్చలేదు కృష్ణవేణికి. మళ్ళీ ఇదే విషయం మాట్లాడబోయింది. అతనికి చికాకు కలిగింది. ఫలితంగా ఇద్దరూ కోపం భోంచేసారు రెండు రోజులు. తరువాత కృష్ణమోహన్ మామూలుగా అయిపోయాడు....!**

ఓ అయిదు నిమిషాల తర్వాత అన్నాడు.

"వాళ్ళు నేనివ్వలేనంతగా యేం అడగలేదు"

"నిజంగానా!?"

"ఔనమ్మా?"

కృష్ణవేణి ముఖం వెలిగిపోయింది.

'అతను అతను అలా అంటాడని అప్పుడే అనుకున్నాను. అందుకే కాబోలు నాకు చాలా చాలా నచ్చాడు'

కూతురి ముఖంలోని వెలుగుని చూసిన రంగారావుగారు యేం చేయటానికి తోచక తల్లితోనూ, భార్యతోనూ సమాలోచనలు జరిపారు. విషయం బైటకి తెలియనీయకూడదు అని పకడ్బందీగా ప్లాను చేసుకున్నారు. మగపెళ్ళివారు వచ్చి లగ్నాలు పెట్టుకున్నారు. పెళ్ళి ఘనంగా జరిగిపోయింది.

పెళ్ళిలో కృష్ణవేణితో కల్సి చిన్నప్పుడు చదువుకున్న గోవర్ధన్ హుషారుగా పెళ్ళిపనులు జోరుగా చేస్తూ యిటూ అటూ తిరుగుతూ పెళ్ళికూతుర్ని రకరకాలుగా ఫోటోలు తీస్తూ, ఆ తీసేప్పుడు పోజు యెలా ఇవ్వాలో అభినయించి చూపుతూ ఒకటి రెండుసార్లు భుజాలు పట్టుకుని సర్ది కూర్చోబెడుతూ వున్నది కృష్ణమోహన్ చూశాడు.

చికాకు పడిపోయాడు.

'ఎవరతను!' విసుగ్గా అడిగాడు.

కృష్ణవేణి అన్నగారు చెప్పాడు.

"గోవర్ధన్ మా ఇంట్లో మాతోబాటుగా పెరిగినవాడు. మా రవికీ అతనికీ భేదం లేదు" అయినా అతని ముఖం మటమటలాడి పోతూనే వుంది.

ఈ విషయం గమనించలేదు కృష్ణవేణి. పెళ్ళి అయి అత్తగారింటికి వెళ్ళి తిరిగి వచ్చింది కృష్ణవేణి. కృష్ణమోహన్ కూడా వచ్చాడు.

* * *

అల్లుడు నడిస్తే అరిగిపోతాడేమో అన్నంత అపురూపంగా చూసుకుంటున్నారు అత్తమామలు. మొదటిరాత్రి గడిచింది. కృష్ణవేణి మనసూ తనువూ ఆనందంగా ఆరాధనగా ఆత్మీయంగా యింకా యేదో యేదో తెలియని మధుర భావనలలో అతనికి అర్పించుకుంది. ఇద్దరూ ఆనంద సాగరంలో ఓలలాడుతూ వుండగానే మూడురోజులూ జరిగిపోయాయ్. మూడవ రోజు గోవర్ధన్ కుర్చీలో కూర్చున్న కృష్ణవేణికి తను తీసిన ఫోటోలు యెలా వచ్చాయో చూపిస్తున్నాడు. అవి చూసి ఆనందపడిపోతూ చిన్నపాపలా కిలకిల్లాడుతూ వుంది., యిది చూశాడు కృష్ణమోహన్. అంతే తన చికాకునీ అయిష్టాన్నీ బైటకి చెప్పేశాడు.

"అతనికి బుద్ధి వుండాలి. అది లేనప్పుడు నీకైనా తెలివి వుండక్కర్లేదూ. నాకిలాంటివి నచ్చవు" అరిచినట్లే అన్నాడు.

కృష్ణవేణి రాయిలా బిగుసుకుపోయింది. పెద్ద కోపం వచ్చింది. విసురుగా జవాబు చెప్పబోయింది. అక్కడేవున్న అన్నగారు చెల్లిని కళ్ళతోనే వారించాడు. గోవర్ధన్‌ని అక్కడి నుంచి పంపేశాడు.

అయినా కృష్ణమోహన్‌కి కోపం తగ్గలేదు.

ఆ రాత్రి కృష్ణవేణితో మాట్లాడలేదు.

కృష్ణవేణికిది చాలా బాధ కల్గించింది. తను పరిచయం తెలియజెప్పినా యిదేమిటి! లోలోపల బాధగావున్నా తనే అతన్ని పలకరించి ప్రసన్నుడిని చేసుకుంది.

కృష్ణమోహన్ రెండురోజులు వుండి ప్రయాణమైనాడు.

"ఇల్లు మూసుకునే వుంచాను మంచిరోజు చూసి కృష్ణని పంపండి" మామగార్కి చెప్పి త్వరగా వచ్చేయి అని భార్యకి చెప్పి రైలు ఎక్కేశాడు.

కృష్ణవేణిని మంచిరోజు చూసి ప్రయాణం చేసి పంపారు తల్లితండ్రులు. మనసు కృష్ణమోహన్ దగ్గరికి యెప్పుడెప్పుడు వెళ్ళాలా అని తొందర పడుతున్నా తల్లిదండ్రులని వదిలి వెళ్ళడం బాధగానే అన్పిస్తోంది కృష్ణవేణికి. స్నేహితులందరి దగ్గరికీ వెళ్ళి 'వెళ్ళి వస్తాను' అంటూ శలవు తీసుకుంటూన్నప్పుడు మాటల్లో తెల్సింది. తన పెళ్ళికి కట్నం యిచ్చింది ఇరవైవేలని. ఆ ఇరవై వేలూ తండ్రి దగ్గరలేక వున్న ఓ యకరం పొలం అమ్మేశాడనీ.

తల తిరిగిపోయింది కృష్ణవేణికి.

'ఈ విషయం ముందే నాకెందుకు చెప్పలేదు నాయనమ్మ మీద విరుచుకు పడింది.

'చెప్తే యేం చేయగలవమ్మా. పెళ్ళి ఒద్దు అంటావు. అంతేగా. ఈ రోజుల్లో ఆ మాత్రం కట్నం కూడా లేకుండా ఎవరు పెళ్ళి చేసుకుంటున్నారే పిచ్చిదానా'

"నాకిలాంటివి నచ్చవు"

"నచ్చకుంటే నీ కొడుక్కి తీసుకోకు" నవ్వింది నాయనమ్మ.

కృష్ణవేణి ఈ బాధని మనసులో దాచుకుని భర్త దగ్గరికి వెళ్ళిపోయింది.

కృష్ణమోహన్ రైలుస్టేషన్‌కి వచ్చాడు. ఆత్మీయంగా స్వాగతం యిచ్చాడు.

రెండు గదుల అద్దె ఇంటికి తీసుకువచ్చాడు. కొత్త కాపురానికి కావాల్సిన సామాను చాల క్లుప్తంగా వుంది.

'ఇల్లెలా వుంది!' తన ధోరణిలో అడిగాడు.

'బాగుంది'

కృష్ణవేణి క్లుప్తంగా జవాబిస్తోందని యిప్పటికి గ్రహించాడు.

'ఏమిటి అలా వున్నావు!'

'... ...'



'మీ వాళ్ళని వదిలి వచ్చేశానని బెంగ!'

'... ...'

"మాట్లాడు. ఇక్కడ మనద్దరమే. నేను రాజా నువ్వు రాణీ. ఈ బుల్లి ఇల్లుని యిద్దరం కల్సి ఓ చిన్న స్వర్గంలా తయారు చేసుకోవాలన్నది నా కల. ఏమంటావు!"

'నాకూ అదే కానీ ఓ విషయం అడుగుతాను. మీరు కట్నం ఇరవైవేలు తీసుకున్నారట కదూ యిది నాకు నచ్చని విషయం' తీవ్ర స్వరంతో అంది కృష్ణవేణి.

'మాడు అన్నీ నాకు తెలియవు. తెల్సినా అది మనకి అనవసరం. వదిలెయ్'

ఈ మాట నచ్చలేదు కృష్ణవేణికి. మళ్ళా యిదే విషయం మాట్లాడబోయింది. అతనికి చిరాకు కల్గింది. ఫలితంగా యిద్దరూ కోపం భోంచేశారు. రెండు రోజులు తర్వాత కృష్ణమోహన్ కోపాన్ని తగ్గించుకుని మామూలుగా అయిపోయాడు. యిద్దరూ మామూలుగా ఆనందంగా వుండసాగారు. సినిమాలు, షికార్లు వగైరా వగైరా. క్షణం తీరుబడి లేకుండా రోజులు గడిచిపోసాగాయ్. ఇరుగుపొరుగు వాళ్ళతో పరిచయం అయింది కృష్ణవేణికి. పక్కింటావిడతో మరీ స్నేహం పెరిగింది. రోజులు వేగంగా గడిచిపోతున్నాయ్.

మీరు కట్నం తీసుకున్నారు అని అప్పుడప్పుడూ దెప్పడం మానలేదు కృష్ణవేణి.

ఆరునెలలు యిట్టా గడిచిపోయాయి. కృష్ణమోహన్ కొత్తలోలా ఇంటికి త్వరగా రావడం లేదు. ఉదయం తొమ్మిదికి వెళ్ళినవాడు రాత్రి పది దాటిన తర్వాతగానీ ఇల్లు చేరడంలేదు. ఆదివారాలు కూడా యేదో పని వుంది అని త్వరగా భోజనం చేసి వెళ్ళినవాడు తిరిగి రావడం రాత్రి పది తర్వాతనే.

'ఏమిటిది? మీరెక్కడికి వెడుతున్నారు' కృష్ణవేణి చాలాసార్లు అతన్ని నిలదీసి అడిగింది.

అతను నవ్వి వూరుకుంటున్నాడు కానీ జవాబు చెప్పడం లేదు. యిందుకు కోపగించుకుంటోంది. సాధిస్తోంది. ఏం చేసినా జవాబు చెప్పటం లేదు. కానీ అతను యెందువల్లనో అలిసిపోతున్నట్లుగా కన్పిస్తున్నాడు. యిదివరకులా ఫ్రీగా డబ్బు ఖర్చు చేయడం లేదు.

'కృష్ణా పొదుపుగా వాడు డబ్బు' అంటున్నాడు.

"నువ్వూ యేదైనా వుద్యోగం చెయ్యకూడదూ!" అన్నాడు ఒకసారి.

"నేను ఉద్యోగం ఎందుకు చెయ్యాలి!" నిలదీసింది భర్తని.

"ఎందుకంటే యేం చెప్పను. ఎలా చెప్పను కృష్ణా 'డబ్బు' అనే రెండక్షరాల మీద ఈ ప్రపంచం నడుస్తోంది. మన అభిప్రాయాలకి అనుగుణంగా నడుచుకోడానికి కూడా డబ్బు అవసరం చాలా వుంది. యిందుకే మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను. నువ్వు యేదో ఒక ఉద్యోగం చూసుకో"

ఈ సాధింపు భరించలేక కృష్ణవేణి స్నేహితులని సలహా అడిగింది. గోవర్థన్‌కి వుత్తరం రాసింది. అతను వెంటనే జవాబు రాశాడు.

'కృష్ణా అతను చెప్పినట్టు చెయ్యి. యేదో ఒక ఉద్యోగం వెతుక్కో. అతను ఏ యిబ్బందివల్ల నిన్నా పని చేయమన్నాడో గ్రహించి అర్థం చేసుకో ఇరవై వేలు కట్నం యిచ్చి కృష్ణమోహన్‌ని పెళ్ళాడిన నేనెందుకు వుద్యోగం చెయ్యాలి అని కదూ నీ ప్రశ్న. కట్నం తీసుకునే వాడిని చేసుకోకూడదు అనే వుద్దేశం నీకుంటే ఆ మాటమీదే నిలబడాలి. కానీ పెళ్ళి అయిన తర్వాత ఆ విషయం పట్టుకుని పోట్లాడే అమ్మాయిలంటే నాకు తగని చికాకు. ఇలాంటి అమ్మాయిలు చాలా మందే వున్నారు మన ఆంధ్రప్రదేశ్‌లో. ఇవ్వడం వారి తప్పు కాదన్నట్టు మాట్లాడడం ఎంత బుద్ధిలేని మాటో వారికెందుకు తెలియదు. వాళ్ళందరిలానే నువ్వూ ప్రవర్తిస్తున్నందుకు నాకు చాలా బాధగా వుంది. కట్నాలు యివ్వటం పుచ్చుకోవటం సదాచారమా, దురాచారమా అన్నది వేరే ప్రశ్న.

చూడు కృష్ణా! జీవితం చాలా విలువైనది. దాన్ని పాడు చేసుకోకు. నీ ఇల్లుని శాంతినిలయంగా వుంచుకో. నీ క్షేమం తెల్పుతూ వుండు. కృష్ణమోహన్‌గారు కులాసా అని తలుస్తాను. యిప్పటికి యింతే సంగతులు.

శలవు

గోవర్థన్

కృష్ణవేణికి వుత్తరంలోని విషయం తలకెక్కింది. యింక వుద్యోగ ప్రయత్నం ప్రారంభించింది. ఒకరిద్దరు స్నేహితుల సహకారంతో అన్వేషణ ప్రారంభించి చివరికి ఓ ఇంగ్లీషు మీడియం స్కూల్లో టీచరు వుద్యోగం సంపాదించ గల్గింది. జీతం మూడు వందలు.

కృష్ణవేణి ఆనందానికి హద్దు లేదు. యెప్పుడెప్పుడు ఈ వార్త భర్తకి చెప్పాలా అని మనసు ఆరాట పడసాగింది. ఈ వుద్యోగం రావటానికి కారణం అయిన సుధ "కాఫీ, యిప్పిస్తే కానీ వదలను" అని పట్టు పట్టింది.

'సరే అలాగే కానివ్వు' కృష్ణవేణి ఒప్పుకుంది.

ఇద్దరూ కల్సి ఓ హోటల్‌లోకి వెళ్ళబోతుండగా కృష్ణమోహన్ ఓ శ్రీమంతురాలులా వున్న యువతితో కల్సి లోపలి నుంచి బయటికి వచ్చి అక్కడే ఆగివున్న కారు ఎక్కాడు. ఆమె కూడా ఎక్కింది.

కారు వెళ్ళిపోయింది.

కృష్ణవేణి చూసింది. కళ్ళు నులుముకుని మరీ చూసింది. నమ్మకం లేక మళ్ళీ చూసింది. ఆ వెళ్ళింది తన భర్తే. అనుమానం లేదు.

ఆవిడ ఎవరు! ఈయనగారు ఆవిడతో వెళ్ళవలసిన అవసరం ఏం వుంది. ఆఫీసుకని చెప్పిచెప్పి ఇదేమిటి!. కృష్ణవేణి వెళ్ళిన కారువైపే చూడసాగింది.

'ఏమిటోయ్ చూస్తూ నిలబడిపోయావ్!' సుధ కృష్ణవేణి చెయ్యి పట్టుకుని లాగింది. కృష్ణ కదల్లేదు.

'ఆ వెళ్ళిన కారు యెవరిది!' గొణిగినట్టు అంది.

'కారు యెవరిది ఏమిటి నీ ముఖం. ఆ కారు యెక్కిన ఆమెదే'

"ఆవిడే... ఎవరూ అని"

"ఆవిడా! ఆవిడ ఓ వెన్నెల విసనకర్ర. తన అందం యెరజూపి అయిదులక్షలకి అధికారిణి అయిన తెలివిగల ఆడది. ఈ మధ్య ఆవిడ ఆస్తి వివరాలు సరీగాలేవని ఇన్‌కంటాక్సు అధికారుల దృష్టివరకూ వెళ్ళిందని అంటారు. అయినా ఆవిడ సంగతి మనకెందుకు! పద పోదాం."



**కసి**

"ఈ ఉద్యోగానికి నువ్వు సెలక్ట్ కావచ్చు? కాకపోవచ్చు? కానీ... నువ్వేమైనా జీవితంలో సాధించ దలచుకొన్నావా!" ఇంటర్వ్యూ కమిటీ మెంబర్ రవిని అడిగాడు.

"మీరు కూర్చున్న సీట్‌లో సాధ్యమయినంత త్వరగా కూర్చోవాలన్నదే నా కోరిక?" కసిగా బదులిచ్చాడు రవి.

—జూపిటర్
(హైదరాబాద్)

బలవంతంగా లోపలికి తీసుకుపోతూంటే కృష్ణవేణి సుధ చేతిని విడిపించుకుంది.

"సారీ సుధా, యిప్పుడు నీకు పార్టీ యివ్వలేను. మరోసారి తప్పక యిస్తాను. వస్తాను" సుధ జవాబు కోసం అయినా చూడకుండా పిచ్చి పట్టినదానిలా రోడ్డు మీదకి వచ్చి ఆగివున్న ఆటో ఎక్కి అడ్రెస్ చెప్పింది.

ఆటో బయలుదేరింది. కృష్ణవేణి తలతిరిగి పోసాగింది. ఆవేశం 'కసి' కోసం, అసహ్యంతో వూగిపోసాగింది.

క్షణం తీరుబడి లేనట్లుగా నటిస్తూ ఈ మధ్యన ఆడుతూన్న నాటకం ఇదా! యెంత మోసం! ఎంత దగా! ఎంత నీచం. ఛీఛీ... యిలాంటి వ్యక్తినా నేను పెళ్ళాడింది! యింత నీచుడికా నా సర్వస్వం ధార పోసింది. ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించింది. యితని కోసమా యిష్టం లేని వుద్యోగం కూడా చేయాలనుకున్నది!

కృష్ణవేణి మనసు కుతకుత వుడికి పోసాగింది.

ఇల్లు వచ్చేసింది. ఆటో అతనికి డబ్బు యిచ్చి తాళం తెరిచి లోపలికి వస్తూంటే పెళ్లినాడు తమరిద్దరూ తీయించుకున్న ఫోటో కన్పించింది.

కోపంతో తీసి దాన్ని నేలకి వేసి కొట్టింది.

అయినా కోపం తగ్గటం లేదు. పైగా తల పగిలిపోతూ వుంది.

ఇప్పుడేం చేయాలి? అతను ఇంటికి రాగానే...

'ఇదేం పని!' అని నిలదీయాలి.

'నా యిష్టం' అని అతనంటే అప్పుడు ఏం చేయాలి! వురి పెట్టుకు చావాలా! పుట్టింటికి రైలెక్కాలా! కొత్తగా వచ్చిన ఆ చిన్న ఉద్యోగం వచ్చే ఆ చిన్న ఆదాయంలో స్వతంత్రంగా బ్రతకాలా!


ఇప్పుడు ఏం చేయాలి!

తీవ్రంగా ఆలోచించ సాగింది కృష్ణవేణి.

ఆవేశం తగ్గటం లేదు. ఆలోచన రావటం లేదు.

అతను వస్తే? వీధి గడపలోనే ఆపి అడగాలి.

**పుట్టిన్రోజు**





**నాకోసం**

**'ఇడ్లీలమీద ఇంతనెయ్యి వేశావేమిటే!' వంటమనిషిని గద్దించింది ఇల్లాలు.**

**''అయ్యో పొరబాటయి పోయిందమ్మా? ఆ యిడ్లీలు నాకోసం విడిగా పెట్టుకొన్నాను. ఇదిగో మీ ప్లేటు తీసికోండి?'' వంటమనిషి జవాబు.**

**—జూపిటర్.**
**(హైదరాబాద్)**

'నీతి లేని నీతో కాపురం చేయటం నాకు కుదరదు' అని గట్టిగా అడిగి ఈ ఇల్లు వదిలేయాలి.

* * *

రాత్రి 12 గంటలు దాటినా కృష్ణమోహన్ రాలేదు. ఆకలి లేదు. నిద్రలేదు. రాత్రి అంతా జాగారం చేసింది. అయినా కృష్ణమోహన్ రాలేదు.

తెల్లవారింది. అతను రాలేదు. పది కావస్తోంది. అతను రాలేదు. ఆఫీసుకి ఫోన్ చేసింది. అతను లేదు.

మధ్యాహ్నం మళ్ళీ ఫోన్ చేసింది.

'ఈ రోజుకి శలవు పంపారు' అని బదులు వచ్చింది.

కృష్ణవేణికి నీరసం ముంచుకు వచ్చింది.

ఆకలి ఆకలి... కడుపులో మండుతోంది.

తను అక్కరలేదు అనుకున్న ఈ ఇంట్లో మంచినీళ్ళు కూడా ముట్టకూడదు. అన్న పట్టుదల యెక్కువ కాసాగింది. అతనికోసం యిలా నిరీక్షించడం ఎందుకు ఓ వుత్తరం రాసి పడేసి వెళ్ళిపోతే పోలా! అన్న ఆలోచన వచ్చింది.

అలా అతన్ని వదిలి వెళ్ళకూడదు. అతను చేసిన తప్పుని యెత్తి చూపి 'మీ మగజాతి యింతే' అని నొక్కిచెప్పి తన అసహ్యాన్ని వెళ్ళగక్కి మరీ వెళ్ళాలి. ఈ నిర్ణయంలోనే నిముషం ఒక యుగంగా గడుపుతూ అయినా ఆ ఇంట్లో అలా వుండిపోయింది కృష్ణవేణి.

ఇదేం తెలియని పొరుగింటి నీలమణి స్టీలు గ్లాసు తీసుకుని ''కృష్ణవేణిగారూ, గ్లాసు పంచదార వుంటే యివ్వండి.మళ్ళీ రేపు ఇచ్చేస్తానూ'' అంటూ వచ్చింది.

'లేదు', అంటున్న కృష్ణవేణిని ఆవిడ పరీక్షగా చూసి భయపడి పోయింది. ఎప్పుడూ చిలకలా నవ్వుతూ వుండే ఈ పిల్ల ఇవాళ యిలా వుందేమిటే! చెరిగిన తలా నలిగిన చీరా అదీనూ. ఏమై ఉంటుందబ్బా! ఆ ఏమై ఉంటుంది! ఇంటింటా వుండేదే అయి వుంటుంది. మొగుడితో దెబ్బలాడి వుంటుంది. అనుకుని ఆవిడ మరో యింటికి వెళ్ళి తన అవసరం తీర్చుకుని ఈ వార్త చిత్రంగా మషాళా తగిలించి చెప్పి మరీ వెళ్ళింది. అలా అలా ప్రాకి పోసాగిందీ వార్త. అసలు రూపాన్ని వదిలి చిలవలూ పలవలూ అయిపోతూ వుంది.

సాయంకాలం ఆరు గంటలు కావస్తోంది.

పక్కనే కాపురం వున్న పార్వతమ్మ ఓ స్టీలు గిన్నె నిండా విరజాజులు కోసి గోడ అవతల నుంచి కేకలు పెట్టసాగింది.

'కృష్ణవేణిగారూ. స్నానం చేసి తెల్లచీర సింగారించారా. యిదిగో జాజులూ మాలకట్టి మరీ మీకిస్తున్నాను. తీసుకోండమ్మా''

కృష్ణవేణి జవాబివ్వలేదు.

''ఏమిటండీ ఏం చేస్తున్నారూ లోపల!''

''... ...''

''నా కాళ్ళు పడిపోతూ వున్నాయి తల్లీ. త్వరగా వూడిపడవేం''

''... ...''

''మీ ఆయన వచ్చేవేళ అయింది చూశారా చంపేస్తారు''

కృష్ణవేణి జవాబివ్వలేదు.

ఆవిడ పిలుపు ఆపదు.

ఇంతలో వాకిట్లో ఆటో ఆగిన శబ్దం అయింది. పక్కింటావిడ పిలుపు ఆగిపోయింది.

కృష్ణవేణి వాకిట్లోకి తొంగి చూసింది.

కృష్ణమోహన్ ఆటోకి డబ్బిచ్చి అంతంతలావు పుస్తకాలు మోసుకువస్తూ కన్పించాడు. అతని ముఖం వాడిపోయింది. బట్టలు నలిగిపోయి వున్నాయి. అలసటగా అడుగులు వేస్తూ మెల్లగా లోపలికి వస్తూనే పిలిచా డు.

''కృష్ణే! కృష్ణే! యేం చేస్తున్నావోయ్?!''

కృష్ణవేణిలో ఆవేశం వచ్చేసింది. కళ్ళు ఎర్రబడిపోయినాయ్. ''చూడూ త్వరగా మంచి కాఫీ యివ్వు'' చేతిలోని పుస్తకాలు టేబిల్ మీద పెట్టే చేతులు ముందుకీ వెనక్కీ ఝుడించి చూసుకుంటూ తన ధోరణిలో మాట్లాడసాగాడు.

రాత్రి చాలా పొద్దుపోయినా ఇంటకి వచ్చేయాలని అనుకున్నాను. కనీ వీలు కాలేదు. రాత్రి ఒంటరిగా ఉండటానికి భయపడ్డావా!

కృష్ణవేణి నుంచి జవాబు రాలేదు.

కృష్ణమోహన్ పాంటు మార్చుకుని లుంగీ కట్టు కున్నాడు. యింకా షర్టు మార్చుకోనేలేదు కానీ యెంతకీ జవాబు రాకపోవడంతో అప్పుడు తలెత్తి చూశాడు.

కృష్ణవేణి రోజూలాగా పరుగున వెళ్ళి కాఫీ తేవటం లేదు. పైగా నిల్చున్న చోటునుంచి కదలకుండా అపరకాళికలా నిప్పులు రాలుస్తూన్నట్లుగా చూస్తోంది.

అతనికేం అర్థం కాలేదు. ఆమె వైపు ఆశ్చర్యంగా అయోమయంగా చూశాడు. 'ఏమైంది!' అన్నాడు.

'నాకేం కాలేదు కానీ మీరింతవరకూ యెక్కడుండి వచ్చారు!'

సహజమైన గొంతులా లేదు కృష్ణవేణిది.

విభ్రాంతిగా చూస్తూ అంతలోనే అన్నాడు.

'రాత్రిరానందుకా ఈ కోపం' అతని పెదవుల మీద సన్నటి నవ్వుతెర.

కృష్ణవేణి జవాబివ్వలేదు కానీ కళ్ళు ప్రశ్నిస్తూనే వున్నాయి.

'పని వుండి వుండిపోయాను'

'ఏం పని!'

''ముందు కాఫీ యివ్వు తర్వాత చెప్తాను''

'మీకు వంటమనిషిని కాదు'

'కృష్ణే!'

'ఆ పేరుతో పిలవ్వద్దు'

'ఎందుకనీ!'

'మీకా అర్హత పోయింది. మీరు ఎక్కడ ఏం చేస్తున్నారో నాకు తెలుసు '


'తెలుసా, అరె ఎలా తెల్సు!'

'స్వయంగా కళ్ళతో చూశాను కనుక సాక్ష్యం అక్కరలేదు'

''చూశావా? ఏం చూశావ్!'' అతను ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

''ఏం చూడాలో అదే చూశాను. కానీ ఒక్కమాట.

**వేషం .**



మాదంపీ మనిషికి అన్నింటికీ మించి 'నీతి' కావాలి. దీన్ని మర్చిపోయారు మీరు. ఎందుకు మరచిపోయారు అని ప్రశ్నిస్తున్నాను''

కృష్ణమోహన్‌కి ఈ మాటలు వెంటనే అర్థం కాలేదు. అతని మనసు, మరేవో భావాలలో మునిగి వుంది. ఓ క్షణం తర్వాతగానీ కృష్ణవేణి విసురు అతని మనసుకి తగల్లేదు. తగిలిన తర్వాత అరక్షణం తెల్లబోయినట్లు అయాడు.

''ఏమిటి నీ అర్థం లేని మాటలు. సూటిగా చెప్పు. 'నువ్వు', 'నీతి' అన్న మాట నన్ను వుద్దేశించేనా అన్నది! అయితే ఎందుకన్నావ్!'' అతని ముఖం ఎర్రగా అయింది.

''నేనూ మాట్లాడేది మీ గురించే''

''అర్థం లేని అభాండాలు వెయ్యకు. సరీగా చెప్పు మరోసారి!'' అతని గొంతు తీక్షణంగా ధ్వనించింది.

కృష్ణవేణి జరిగినదంతా మరీ పెద్ద గొంతులో చెప్పి తన అసహ్యాన్ని యేవగింపుని కళ్ళలో వ్యక్తపరుస్తూ ఆఖరుగా అంది.

''నేను దేన్ని అయినా సహించగలను కానీ... కానీ యిలాంటిని చచ్చినా సహించలేను''

'కృష్ణే' అరిచాడు కృష్ణమోహన్.

''మీ అరుపులకి భయపడను. వెనక్కి అడుగు వెయ్యను' పెట్టె చేతిలోకి తీసుకుని చకచకా గడప దాటబోయింది.

'ఆగు' గర్జించినట్లే అన్నాడు.

'ఆగను, ఆగను గాక ఆగను' విసురుగా మరో అడుగు ముందుకు వేసింది.

''ఎంత ఫూల్‌వి నువ్వు!'' విసురుగా వచ్చి రెక్క పట్టుకున్నాడు.

ఇరుగూ పొరుగూ యిటే చూస్తున్నారు. యిది చూసిన కృష్ణమోహన్‌కి ఒళ్ళు తెలియలేదు. అభిమానం అవమానంతో అతని తల కొట్టేసినట్లు అయింది. అంతే వీధి తలుపు తాళం వేసేసాడు.

కృష్ణవేణిని రెండు భుజాలూ పట్టుకుని కుదిపేస్తూ...

''ఎంత బుద్ధిలేదు నీకు. నన్నే అనుమానిస్తావా?!''

కృష్ణవేణి అతని వైపు అసహ్యంగా చూసింది.

యిది చూసి భరించలేక ఈడ్చి కొట్టాడు.

కృష్ణవేణి రుద్రకాళిలా అయింది. ఆమె కళ్ళు యింకా యింకా ఎర్రగా మారుతున్నాయి.

కృష్ణమోహన్ రెండు నిముషాలు కళ్ళు మూసుకున్నాడు... కోపాన్ని కంట్రోల్ చేసుకున్నాడు. దీర్ఘంగా నిట్టూర్చి కళ్ళు తెరిచాడు.

కృష్ణవేణి చెప్పులు వేసుకుని వీధి వాకిలి తలుపు తెరుస్తోంది.

''కృష్ణే! ఒక్క క్షణం ఆగు''

కృష్ణవేణి ఆగేలా లేదు.

''అసలు ఏం జరిగిందో నేచెప్తాను. పూర్తిగా విను. ఆ తర్వాత నీకు నన్ను వదిలి వెళ్ళాలనిపిస్తే అలాగే వెళ్ళు. ఆ తలుపు నేను తెరుస్తాను. రా వెనక్కి.

కృష్ణవేణి వెనక్కి రాలేదు. అలా అని ముందుకి అడుగు వెయ్యలేదు.

కృష్ణమోహన్ శాంతంగా చెప్పసాగాడు.

కృష్ణే నువ్వు కొత్తగా కాపురానికి వస్తూనే నన్ను ఒక ప్రశ్న వేశావు ''కట్నం తీసుకోవటం న్యాయమేనా? అని. అప్పుడు నేను నీ మాట నిర్లక్ష్యంగా తోసిపారేశాను. కానీ తర్వాత చాలా ఆలోచించాను. పెళ్ళి అయి యెన్ని సంవత్సరాలు గడిచినా ఈ విషయం జీవితాల్లో అప్పుడప్పుడూ కలతలకి కారణం అవుతూనే వుంటుంది. మా తల్లిదండ్రులు ఏ వుద్దేశంతో దాన్ని తీసుకున్నా ఆ విషయం మనమధ్య సమస్యలని తేకూడదు. అయితే జరిగిపోయిన విషయాన్ని యెలా పరిష్కరించటం అని చాలా ఆలోచించాను. నాకో వుపాయం తట్టింది. అది యేమిటంటే మా వాళ్ళు తీసుకున్న డబ్బుని కొంతగా మీ నాన్నకి యిచ్చేస్తే సరిపోతుందని. యిందుకు నేను నా జీతంలో కొంత డబ్బు పొదుపు చేయాలని ప్రయత్నించాను. నా జీతంలో యెక్కువగా మిగల్చలేకనే నిన్ను ఏదైనా వుద్యోగం చూసుకోమని చెప్పాను. నేను సాయంకాలం ఆరు తర్వాత రెండు మూడు గంటలు ఓ శ్రీమంతులకి లెక్కలు వ్రాసే పనిని కుదుర్చుకున్నాను. ఆ శ్రీమంతురాలే రాధికాదేవి. ఆవిడ జీవితం యెలాంటిదైనా దానితో నాకు పనిలేదు.

నా పనికి ఆవిడ ప్రతిఫలం యిస్తానంది. యింతకు మించి నాకూ ఆవిడతో సంబంధం లేదు. ఈవిడతో కల్పి కన్పించినందుకే నువ్వు నన్ను అపార్థం చేసుకున్నావని అర్థమైంది నాకు. కృష్ణే! చూడూ యేదో ఒక బలహీనత వున్న వ్యక్తిలో మరే మంచీ వుండదని అనుకోవడం మూర్ఖత్వం.

కృష్ణవేణికి కృష్ణమోహన్ చెప్పే మాటలు విన్పిస్తూనే వున్నాయి. కానీ మనసు పని చేయడం లేదు. ఇది నిజమా! కలా!

నిన్న జరిగినది నిజమా?! యివాళ జరుగుతున్నది నిజమా!? ఏది నమ్మాలి! ఏది నమ్మకూడదు! కృష్ణవేణి తల గిర్రున తిరిగిపోతూ వుంది. నిన్నటి నుంచీ మనసులో జరుగుతూన్న సంగ్రామం తాలూకు భావాలు నుంచి తేరుకోలేకుండా వుంది.

''నీకింకా నమ్మకం కల్గలేదా కృష్ణే అయితే చూడు. యిదిగో మొదటిసారిగా మీ నాన్నకి పంపిన అయిదువందల రూపాయల మనిఆర్డర్ రసీదు'' అంటూ ఆ రసీదు కృష్ణవేణి మీదకి విసిరి నీరసంగా అన్నాడు. నే అనుకున్నది ఒకటి? జరిగింది మరొకటి. ఈ మొదటి రసీదు అందగానే దీన్ని తెచ్చి నీకు చూపి ఆశ్చర్య పర్చాలని అనుకున్నందుకు బాగా శాస్తి జరిగింది. యింతకు మించి నే చెప్పవల్సింది లేదు.

కృష్ణవేణి తండ్రి సంతకంతో వచ్చిన ఆ రసీదుని చూస్తూ అలా వుండిపోయింది చాలాసేపు. ఆమె మనసులోని తుఫాను శాంతించింది. తలతిప్పి భర్తవైపు చూసింది. కృష్ణమోహన్ వాలుకుర్చీలో వాలి కళ్ళమీద చేతులు వుంచుకుని వుండిపోయాడు.

కృష్ణవేణి కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. నీళ్ళు నిండిన కళ్ళతోనే కృష్ణమోహన్ వైపు చూడసాగింది.

''ఎంత మంచివాడు!''

నాయనమ్మ పెళ్ళిలో అన్నమాట గుర్తుకి వచ్చింది.

తను క్రితం జన్మలో బంగారుపూలతో పూజ చేసిందా!

*



పొదుగు

''నేను పెరిగిపోయిన నాబరువు గురించి బాధపడటం లేదు. నా బరువును బట్టి నా పొదుగు పదకొండు అడుగులు ఉండాలి. కానీ అయిదు అడుగులే ఉన్నానని నా బాధ?'' వాపోయింది పావని స్నేహితురాలితో.

—జూపిటర్
(హైదరాబాద్)

అరుంధతి.

ఉషశివని.

